
# తడిసిన రెక్కలు

- ములగాడ సురేష్ కుమార్




(గత సంచిక తరువాయి)

"అమ్మాయి కూడా ఏదైనా ఉద్యోగం గట్రా.."

"అవునమ్మా, పావని ఇక్కడికి దగ్గర్లోని గాయత్రి అకాడమీలో కామర్స్ లెక్చరర్‌గా పని చేస్తోంది. కామర్స్ తన స్పెషలైజేషన్ కదా"

"మరి ఇంట్లో?"

"వీడి కోసమా, పొద్దున్నే స్కూలుకెళ్ళి పోతాడు. ఎనిమిది నుండి ఆరుదాకా అరగదీసేస్తున్నారు. టిఫిన్, భోజనం అన్నీ వాళ్ళే. పొద్దున్న డ్రైవర్ దింపి వస్తాడు. సాయంత్రం నేను తీసుకొస్తాను. మా ఆఫీసుకంటే వీడి స్కూలే ఎక్కువ టైమ్ పని చేస్తోంది" కొడుకుని ఒళ్ళోకి చేర్చుకుని, వాడి తల నిమురుతూ చెప్పాడు వెంకట్.

"మీ అందరూ ఎవరిదారిన వాళ్ళు పోతే, ఈ ఇల్లూ..అసలే ఊరికి దూరంగా ఉన్నట్లు ఉంది"

"కెప్టెన్ ఉందిగా. అదేనమ్మా ఇందాక నీ మీద పడబోయిందే, అది. మేలుజాతి కుక్క. మాటలాడలేదు గానీ, మిగతా అన్ని పనులు మనుషుల కంటే బాగా చేస్తుంది. మా ఫ్యామిలీలో అదొక మెంబర్"

"నీ మొహం పెంపకం, అలా అది మీదపడి కండలు పీకేస్తే, ఎవడో నీ మీద కేసు పెట్టేస్తాడు జాగ్రత్త"

"కెప్టెన్ ఇప్పటివరకూ అమ్మని చూడలేదు కదా, ఎవరో అపరిచితులు గేటు మీద చెయ్యి వేసేశారని అనుకుంది, ఒకసారి అలవాటు పడితే మరిచిపోదు"

"అమ్మో కుక్కలంటే నాకసలే భయంరా. అందునా అది సింహంలా ఉంది, దాని పెద్ద నోరు, కోరలు అవీ చూసి నాకు పైప్రాణాలు పైనే పోయాయి, కొత్తవాళ్ళం వచ్చామని ఇందాకట్నుంచి అరుస్తూనే ఉంది చూడు"

"కట్టేశామని అరుస్తోందమ్మా, అదీకాక ఇవాళ మార్నింగ్ వాక్‌కి కూడా తీసుకెళ్ళలేదని దాని గొడవ" అని చెప్తూనే" మూర్తీ! కెప్టెన్‌ని వదిలెయ్యి" అన్నాడు.

"అమ్మో వద్దురా బాబూ, నాకు చచ్చే భయం. మేమున్నన్నాళ్ళూ దాన్ని కనబడకుండా కట్టెయ్యరా నాయనా" ప్రభావతి మాట పూర్తయ్యేలోగానే, కెప్టెన్ పులిలాంటి నడకతో అక్కడికి ప్రవేశించింది.

కూర్చున్న కుర్చీలో కాళ్ళు రెండూ పైకి పెట్టుకుని, పక్కనే ఉన్న కొడుకు చేతిని గట్టిగా పట్టుకుంది ప్రభావతి.

"కట్టెయ్యమని చెప్పరా" అంది.

"భయం లేదమ్మా, చెప్పానుగా జాతి కుక్కని, ఏం చేయదు. కెప్టెన్ కం హియర్" అది దగ్గరగా వచ్చింది.

"ఇది మా అమ్మ, అమ్మ, మై మదర్, షేక్ హాండ్ ఇవ్వు"

ఒక నిముషం ప్రభావతి కాళ్ళని వాసన చూసి, కుడికాలు ఎత్తి షేక్‌హేండ్‌లాగా నిలబడింది.

"వద్దురా, నాకు దాన్ని చూస్తేనే భయంగా ఉంది" కట్టెలా బిగుసుకుపోయిన ప్రభావతి ఎలాగో గొంతు పెగల్చుకుని గొణిగింది.

"సరే షేక్ హాండ్ వద్దులే నమస్తే పెట్టు"

కొర్డిగా వెనక్కి వెళ్ళి, ముందు కాళ్ళు పూర్తిగా నేలకి ఆన్చి, తల వాటి మధ్య పెట్టింది.

"గుడ్, నాన్నగారికి కూడా నమస్తే పెట్టు" తండ్రివైపు చూపిస్తూ అన్నాడు.

రాంప్రసాద్‌గారి వైపు తిరిగి మళ్ళీ అలాగే చేసింది కెప్టెన్.

"ఏదీ షేక్‌హాండ్ ఇవ్వు" రాంప్రసాద్‌గారు మెచ్చుటపడ్డారు. ముందుకు వెళ్ళి ఆయనకి దగ్గరగా నిలబడి కుడికాలు ఎత్తి షేక్‌హాండ్ కోసం చాపిన ఆయన చేతిలో పెట్టింది.

"చాలా బలంగా ఉందిరా" ఆ కాలుని కొర్డిగా ఊపి వదిలేస్తూ అన్నారు.

"తాతా నేను కూడా షేక్‌హాండ్ ఇస్తా, మామయ్యా, నాకూ ఇమ్మని చెప్పవా" కెప్టెన్ ఆమె దగ్గరకి కూడా వెళ్ళి, కాలు ఎత్తి నిలబడింది.

"హాయ్ భలేభలే, షేక్‌హాండ్, షేక్‌హాండ్" పిల్లలిద్దరూ దానితో చేరిపోయారు.

❋ ❋ ❋

"చూడమ్మా పావనీ, బాబు వచ్చేసినట్టున్నాడు" వాకిట్లో కారు ఆగిన అలికిడికి లోపలికి చూస్తూ అన్నారు రాంప్రసాద్‌గారు.

"ఏమిట్రా నాలుగేగా అయ్యింది. అప్పుడే ఆఫీసు విడిచిపెట్టేశారా"

"లేదు నాన్నా, పర్మిషన్ పెట్టి వచ్చాను" ఉత్సాహంగా లోపలికి దూసుకుని పోతున్న కొడుకు వెంబడే లోపలికి తనూ వెళ్ళారు రాంప్రసాద్‌గారు.

లోపలికి వెళ్ళీ వెళ్లగానే, హాల్లో కూర్చుని టీవీ చూస్తున్న తల్లి దగ్గర నేల మీదే కూర్చుండిపోయాడు వెంకట్.

"పైన కుర్చీలో కూర్చో నాన్నా, బట్టలు నలిగిపోతాయి"

"ఫర్లేదుగానీ, ఇలా చూడు అమ్మా" జేబులోంచి ఓ కవరు తీసి చూపిస్తూ అన్నాడు.

"ఏమిట్రా అది?"

"చదువు"

"ఇదేదో ఇంగ్లీషులో ఉంది, మీ నాన్నగారికి ఇవ్వు చదువుతారు"

"చదవడమెందుకు, విషయం చెప్పరా" రాంప్రసాద్‌గారు అందుకున్నారు.

"హిందీ ఛానల్" జెమ్ టీవీ" వాళ్ళ

## కథా రచయిత(త్రు)లకు మనవి

'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వార పత్రికకు కథలు పంపేవారు ఈ క్రింది విషయాలు గమనింప కోరతాము.

★ కథ అర తావు సైజులో 8 పేజీలు మించరాదు.

★ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

★ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

★ కథలను త్రిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. – ఎడిటర్

దగ్గరినుండి నాన్నా, వాళ్ళు ప్రతి శనివారం సాయంత్రం కపుల్స్ కోసం, అంటే మొగుడూ పెళ్ళాలకోసం "ఎక్ దుజే కేలియే" అని ప్రోగ్రాం చేస్తున్నారు కదా!"

"మేం దాన్ని చూసి ఏడిస్తే కదా? అయితే"

"చాలా పాపులర్ ప్రోగ్రాం నాన్నా".

"అలాగా నాన్నా, అందులో మీ ఇద్దరికీ ఏమైనా ప్రైజ్ వచ్చిందేంట్రా"

"అమ్మ భలే కరెక్ట్‌గా ఊహిస్తుంది. ప్రైజ్ ఇంకా రాలేదుగానీ, సౌత్ ఇండియా సెమీఫైనల్స్‌లో మా జంట గెలిచిందమ్మా. ఫైనల్స్‌కి వచ్చామన్నమాట. అందులో కూడా గెలిస్తే, అప్పుడు ఇస్తారు ప్రైజ్"

"నీకా తెలివుంది లేరా, మీ ఇద్దరికే వస్తుంది ప్రైజ్"

"ఫైనల్స్ ఎప్పుడురా"

"రేపు పదకొండు తారీఖున షూటింగ్ నాన్నా"

"వచ్చే పదకొండేనా, అయితే నేను కూడా వస్తా షూటింగ్‌కి" సరస్వతి కళ్ళల్లో సంబరం.

"మనం అప్పటిదాకా ఉంటామటే, రెండు రోజుల్లో బయలుదేరాలి, అక్కడ ఇంట్లో ఎవరూ లేరు కదా, గేదెల్ని ఆ రామయ్యగారి మీద వదిలి వచ్చాం" రాంప్రసాద్‌గారు అన్నారు.

"షూటింగ్ ఇక్కడ కాదు నాన్నా, ముంబాయిలో"

"ముంబాయిలోనా" రాంప్రసాద్, ప్రభావతులలో ఎవరు ముందు అడిగారో తెలియ లేదు.


100% AYURVEDIC PRODUCT

గ్యాస్ట్రబుల్‌తో బాధపడుతున్నారా?
మలబద్ధకముతో
ఇబ్బంది పడుతున్నారా?
కడుపునొప్పి మొదలగు జీర్ణశక్తికి
సంబంధించిన వ్యాధులకు అనేక
సంవత్సరముల నుండి
ప్రయోగములు చేసి చంద్రికా వారిచే
తయారుచేయబడినటువంటి
అతి ఉత్తమమైన ఆయుర్వేద మందు

క్యాప్‌జైమ్
చూర్ణము




జీర, ఇంగువ, సైంధవలవణం, యవాక్షారము, ఇసబ్‌గోల్, మారీచము మొదలగు అనేక రకములైనటువంటి అతి ఉత్తమమైన ఆయుర్వేద మూలికలతో తయారుచేయబడినది.

ఈ క్యాప్‌జైమ్ చూర్ణము తీసుకొనుట వలన ఎటువంటి సైడ్‌ఎఫెక్ట్స్ రావు

మార్కెట్ చేయువారు
రామా మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ & కో.
పార్కురోడ్, విజయవాడ -1. ఫోన్: 2424133.

# ఆడవాళ్లూ మీకు జోహార్లు



కాకాని కమల



## మహిళా ప్రభంజనం

ఆడది గడపదాటితే అరిష్టాలని, ఆడది తిరిగి మగాడు తిరక్క చెడ్డాడని, "నస్త్రీ స్వాతంత్ర్య మర్హతిః" అని ఇలా స్త్రీల అణచివేత గురించి ఎన్నెన్నో సామెతలున్నాయి. కానీ వాటన్నిటిని త్రోసిరాజని నేటి మహిళ ఉద్యమిస్తోంది అనటానికి ప్రబల నిదర్శనం రాజకీయ రంగంలో స్త్రీ చైతన్య ప్రభంజనం.

మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటు ఆమోదంకోసం పడిగాపులు గాస్తుంటే, అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు మహిళలు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించగలిగారు. ఈ విధంగా రాజకీయాల్లో రాణించే సత్తా, సమర్థత తమకు ఉన్నాయన్న విషయాన్ని చాటి చెప్పారు. షీలా దీక్షిత్, ఉమాభారతి, వసుంధరరాజెలతో కలిసి ప్రస్తుతం ఐదు రాష్ట్రాలు మహిళల చేతుల్లో ఉన్నాయన్నమాట. మిగతా రెండింటిలో ఒకటి జయలలిత సారథ్యంలోని తమిళనాడు కాగా రెండోది రబ్రీ నేతృత్వంలోని బీహార్. ఏకకాలంలో ఐదుగురు మహిళా ముఖ్యమంత్రులు ఉండటం స్వతంత్ర భారత చరిత్రలో ఇదే మొదటిసారి. మహిళల సాధికారత దిశగా ఈ ఏడాదిలో ఇది అత్యంత కీలక పరిణామం. *

"పడకొండున షూటింగ్ చేసి, సంక్రాంతి రోజున ప్రసారం చేస్తారు, సాయంత్రం ఏడున్నరకి."

"బాగానే ఉందిగానీ, ముంబాయిదాకా వెళ్ళి వచ్చేసరికి ఎంతో ఖర్చవుతుంది కదా, ప్రైజ్ డబ్బులు దానికే సరిపోతాయేమో"

"ఫ్లైట్ టికెట్స్ వాళ్ళే పంపించారమ్మా. ఆ కవరులోనే ఉన్నాయి చూడు"

"ఇక్కడి నుండి, విమానంలో అక్కడికి తీసుకెళ్ళి చేస్తారా ప్రోగ్రాం. హారి వీళ్ళ దుంప తెగ, అంటే దీని మీద వాళ్ళకెంత లాభం ఉండి ఉంటుందంటావు"

"పొద్దున్న వెళ్ళి సాయంత్రం వచ్చేయడమేనా?"

"ముందు రిహార్సల్స్ ఉంటాయి కదా, ఎనిమిది వెళతాం, షూటింగ్ అయిపోగానే వచ్చేస్తాం"

"ఎనిమిది అంటే రేపే కదా?"

"అవునమ్మా"

"ఏడ్చినట్టే ఉంది. మేం ఇలా రావడం, మీరు అలా బయలుదేరడం, మాక్కూడా ఇప్పుడో రేపో బయలుదేరేట్టుగా, టికెట్ తియ్యరా, ఊరెళ్ళిపోతాం"

"అవును బాబూ, నిన్ను చూశాం కదా, ఇల్లూ వాకిలీ అంతా చాలా బావున్నాయి. మళ్ళీ వచ్చినప్పుడు కొన్నాళ్ళు ఎక్కువ రోజులు ఉంటాంలే"

"భలేవాళ్ళమ్మా, ఇంతా వచ్చింది, ఒక్క రోజు ఉండడానికా, మేం అలా వెళ్ళి ఇలా వచ్చేస్తాం, టీవీలో నా ప్రోగ్రాం చూడకుండా వెళ్ళిపోతారా ఏం?"

"అది కాదురా, అక్కడ ఇల్లూ వాకిలీ పైవాళ్ళకి వదిలేసి వచ్చాం కదా, అదీ, నువ్వు ఇన్నాళ్ళకి ఉత్తరం రాసి టిక్కెట్టు కూడా తీసి పంపించావు కదా, రెండు రోజులని బయలు దేరి వచ్చాం"

"నేను చెప్తుంటే మీ అబ్బాయి వినిపించుకోలేదత్తయ్యా. అత్తయ్యనీ మామయ్య గారినీ వదిలేసి ఎలా వెళ్తామండీ, అంటే నన్ను నోరు మూసుకోమన్నారు, వెళ్ళండి, వెళ్ళి, మేం ముంబాయి రావట్లేదని, ఆ టీవీ వాళ్ళకి ఫోన్ చేసి రండి" కోడలి మాటకి పెద్దవాళ్ళిద్దరూ ఉలిక్కి పడ్డారు.

"అదేమిటమ్మాయ్, మా కోసం మీరు ప్రయాణం మానుకోవడమేమిటి" రాంప్రసాద్ గారు తరువాత మాట కోసం తడబడ్డారు.

"ఇల్లూ వాకిలి వదిలేసి వచ్చామనే బాధ తప్ప, మాక్కూడా ఏమన్నా పెద్ద పనా పాడా? ఎక్కడున్నా ఒకటే. రెండు మూడ్రోజుల్లో వచ్చేస్తామంటున్నారుగా, వెళ్ళి రండి. వెళ్ళి టీవీలో ఇచ్చే అన్ని ప్రైజులూ పట్టుకురండి" ప్రభావతి అందరి తరఫునా హామీ ఇచ్చేసింది.

* * *

"ఏమండీ మిమ్మల్నే, ఓసారి ఆ టీవీ కట్టేసి ఇలా రండి" ఇంటి వెనకున్న ఖాళీస్థలం నుండి ప్రభావతి పిలుస్తుంటే అటువైపు వెళ్ళారు రాంప్రసాద్‌గారు.

"దీన్ని చూడండి. పొద్దున వేసిన బ్రెడ్ అలానే ఉంది. తరువాత పోసిన పాలు కనీసం వాసన కూడా చూడలేదు. పచ్చి మంచి నీళ్ళు కూడా తాగలేదండి నిన్నటి నుంచి."

"ఇంట్లో వాటి మనుషులు కనిపించకపోతే, జంతువులు అంతే ప్రభా! బెంగ పెట్టుకుంటాయి."

"ఏమీ తినకపోతే, దానికేదైనా అయితే..."

"ఏమీ అవదులే. నెలల తరబడి ఎదురు చూస్తాయట, ఎక్కడో చదివాను."

"మీకేం తెలీదు. పులిలా ఉండే కుక్క పిల్లిలా ముడుచుకుని పడి ఉంటే, ఏదోదో చెబుతారు."

"నన్నేం చేయమంటావు?"

"ఏదైనా చెయ్యండి. అందుకేగా మిమ్మల్ని పిలిచింది."

"దగ్గరకెళ్తే కరకరలాడించేసేలా ఉంది. నేనేం చేయగలను. ఆ డ్రైవర్ ఏడీ? వాణ్ణి పిలిస్తే సరి!"

"వాడు ప్రొద్దున్న దీన్ని కట్టేసి, బ్రెడ్, పాలు పోసి మాయమైపోయాడు. మళ్ళీ కనబడలేదు."

"ప్రభా! దగ్గరకి వెళ్ళకు, కుక్క కరిచిందంటే తరువాత చచ్చే చావు."

"కెప్టెన్ ఇలా రా, ఇది తిను" ప్రభావతి, బ్రెడ్ ముక్కలు ఏరి పెడ్తుంటే చక్కగా తినేసింది, తరువాత పాలు కూడా తాగేసింది.

"ఏమండీ ఇది నా మాట చక్కగా వింటోందండీ" ప్రభావతి సంబరపడింది.

* * *

అలా మొదలైంది వారి స్నేహం. ఆ ముగ్గురికీ కెప్టెన్‌దే లోకమైపోయింది. పొద్దున మార్నింగ్ వాక్, ప్రభావతి కూడా వస్తేనేగానీ కెప్టెన్ బయలుదేరదు. తరువాత రాంప్రసాద్ గారికి, పేపరు తెచ్చిస్తుంది, ఆయన మొక్కలకు నీళ్ళు పోసినంతసేపూ అక్కడే ఉంటుంది. సరస్వతి తోటి ఆడుకుంటుంది. బాల్ విసిరేస్తే

మళ్ళీ తెస్తుంది. ప్రభావతి లేచి నిలబడితే చాలు ఆమె చెప్పులు తెచ్చి కాళ్ళ దగ్గర పెడుతుంది. దానికి ఆకలి వేస్తే ఇంటి వెనక ఖాళీస్థలం దగ్గరికి పరిగెత్తి దాని ప్లేటు వద్ద నిలబడి మొరుగుతుంది. ఒక మనిషిలాగా ఏ పని చెప్పినా చేస్తోంది.

పదకొండో తేదీ సాయంత్రం వెంకట్ ముంబాయి నుండి ఫోన్ చేశాడు. ఎలా ఉన్నారని అడిగాడు. షూటింగ్ ఇంకా పూర్తవలేదన్నాడు. కనుక ఆ రోజు బయలుదేరట్లేదన్నాడు. ముంబాయిలో పావని వాళ్ళ నాన్నగారింట్లోనే ఉన్నామన్నాడు. ఆ రోజు అభికి కొద్దిగా జ్వరమొచ్చిందన్నాడు.

పదమూడున మళ్ళీ ఫోన్ చేశాడు వెంకట్. ప్రోగ్రాం ఎల్లుండి ఏడున్నరకి టివిలో వస్తుంది చూడమన్నాడు. అభికి జ్వరం తగ్గకపోవడం వల్లే, పండగ ఎలానూ వచ్చేసింది కనుక, వాళ్ళ మామగారు బలవంతపెట్టడం చేత, రావడం కుదర్లేదన్నాడు. పగలంతా కెప్టెన్ తోటి, సాయంత్రమైతే టీవీ తోటి రాంప్రసాద్‌గారి కుటుంబానికి అక్కడ తెలీకుండానే రోజులు గడిచిపోతున్నాయి.

సంక్రాంతినాడు, ప్రభావతి ఓపిగ్గా చేతనై నంతవరకు కష్టపడి పిండివంటలు, పాయసం అన్నీ చేసింది. సాయంత్రం అయ్యేసరికి అంతా టీవీ దగ్గరకి చేరిపోయారు. ప్రోగ్రాం మొదలైంది. తెరమీద కొడుకూ, కోడలూ, మనుమడూ కనపడగానే ఇక్కడ వీళ్ళకి చెప్పలేని ఆనందం. మొత్తం మూడు జంటల్ని పిలిచారు. అంతా హిందీలో మాట్లాడుతుండ డంతో, అక్షరం అక్షరం అర్థం కాకపోయినా, విషయం అర్థమైంది. చివరికి వెంకట్ వాళ్ళకి ప్రైజ్ రాలేదు. ముగ్గురిలో వాళ్ళదే చివరి పాయింట్లు.

"మనవాళ్ళు బాగానే చెప్పారు కదండీ, ప్రైజ్ ఎందుకు ఇవ్వలేదు?"

"మామయ్య రెండు తప్పులు చెప్పాడు, రెండుసార్లు ఆ ఎర్రలైటు టింగ్‌మంటూ వెలి గింది కదా, ఎర్రలైటు వెలిగితే తప్పు అన్న మాట" సరస్వతి సమాధానం చెప్పింది.

"వాళ్ళల్లో వాళ్ళకే ఏవో ఉంటాయిలే ప్రభా, ప్రైజులు మనలాంటివాళ్ళకి ఇవ్వరు" రాం ప్రసాద్‌గారి మాటే కరెక్ట్ అని సరిపెట్టుకుంది ప్రభావతి.

Sree ... Venkatarayudu Memorial Library
TANUKU
W. G. Dt. A. P.

## గురుదేవో మహేశ్వరః

# మీ సమస్యలకు పరిష్కారాలు

**"వేమనారాధ్యస్వామి'**

***నా జీవితం పెళ్ళి అయిన దగ్గర నుంచి కష్టాలే. నా భర్తకు ప్రతిదీ అనుమానమే. పాలవాడితో, ఇస్త్రీవాడితో కూడా సంబంధం అంటకడతాడు. అతను మాత్రం చూసిన అమ్మాయినల్లా కోరుకుంటాడు. కనీసం ప్రేమగా కూడా మాట్లాడడు. నాకు ఇద్దరు ఆడపిల్లలు. అతను మారతాడా? పెద్ద అమ్మాయి 10 వ తరగతి రాసింది. చిన్న అమ్మాయి 6 వ తరగతి. పిల్లల భవిష్యత్ బాగుంటుందా? దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షులాగా ఉంది నా జీవితం. ఎప్పుడు ఏమంటాడో తెలియదు. కొడతాడు. రోజు రోజూ భయం భయంగా ఉంటుంది. మనస్సంతా ఆందోళనగా ఉంటుంది. దయచేసి నా సమస్యలకు పరిష్కారం చెప్పండి.***

**- చావా పద్మజ, అమరావతి**

అనుమాన పిశాచానికి ఆడ, మగ అన్న తేడా లేదు. అందర్నీ పట్టి పీడిస్తుంది. నేటి సమాజంలో శృతిమించుతున్న శృంగార ధోరణులే అందుకు కారణం. ప్రతి మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆరాధించండి, మేలు కలుగుతుంది.

**ఈ శీర్షికకు ప్రశ్నలను పంపేవారు, తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ, సమయం, నక్షత్రం, నివసించే ప్రాంతం వివరంగా రాసి మాకు పంపండి. వారం వారం మీ ప్రశ్నలకు "వేమనారాధ్యస్వామి'గారు మీ సమస్యలకు ఉపాసనాబలంతో పరిష్కారాలు చెబుతారు.**

**- ఎడిటర్**

* * *

పండుగ మర్నాడు ప్రొద్దుటికి చేరుకున్నారు వెంకట్ కుటుంబం.

"భౌ భౌ" అంటూ పరుగున వారివద్ద కెళ్ళింది కెప్టెన్.

"వారం రోజులకే ఎంత చిక్కిపోయింది చూడు, మనం లేకపోతే బెంగ"

"మంచి కుక్కరా అబ్బాయ్, చెప్పినమాట వింటుంది. ఇంటి మనిషిలా వెంట తిరుగు తుంది" రాంప్రసాద్‌గారు, ప్రభావతి, కుక్కకి సర్టిఫికేట్ ఇచ్చేశారు.

"సరే నాకు ఆఫీసుకి లేటౌతుంది, సాయం త్రం మాట్లాడదాం, మీ ప్రోగ్రాం ఏమిటి నాన్నా"

### మీకు తెలుసా?

- హైదరాబాద్ నవాబుకు 500 మంది బేగములు (రాణులు) వుండేవారట!
- 17వ శతాబ్దంలో మధురనాయక రాజుకు 700 మంది భార్యలుండేవారట.
- తిరుమల నాయకునికి 200 మంది, కిలవన్ సేతుపతికి 47 మంది భార్యలుండే వారట. వీరంతా తమ భర్తలు చనిపోయి నప్పుడు సతీసహగమనం చేశారట!

"ప్రోగ్రాం ఏముంది, ఇక బయలుదేరడమే. నీ వీలుని బట్టి మాకు టికెట్ తీయించి ఇస్తే"

"మామయ్యా నాకు హైదరాబాద్ అంతా చూపించవా మరి?" సరస్వతి ప్రశ్న.

"మీరు సండే దాకా ఉంటే చూపిస్తాను. నాన్నగారు ఉండలేమని అంటున్నారు మరి"

"సండే అంటే, వారం ఉందే పిల్లా, అప్పటి దాకా ఉండడం కుదరదులే గానీ, మళ్ళీ ఎప్పు డైనా వచ్చి చూస్తాంలేరా, అయినా చిన్న పిల్ల దీనికేం అర్థమౌతాయి. ఇప్పుడు చూపించినా కూడా, కొంచెం పెద్దయిన తరువాత అన్నీ తెలుస్తాయి. ఈ రోజుకో రేపటికో టికెట్ తీసే సుకో మాకందరికీ" ప్రభావతి సరస్వతి కోర్కెను కొట్టి పారేసింది.

"సరే, ఆఫీసుకి వెళ్ళి ఫోన్ చేస్తాను ఏ సంగతీ"

* * *

"బాబూ మూర్తీ, ఆ బ్యాగ్ ఈ సీటు కింద పెట్టెయ్. అది మనదే కదా ఇలా ఇవ్వు. ఇక్కడే తగిలించుకుని, పడుకునేటప్పుడు తలకింద పెట్టుకుంటాను" ట్రెయిన్‌లోకి ఎక్కిన తరువాత సామాను సర్దుకుంటూ అంటోంది ప్రభావతి.

"మనం సర్దుకుందాంలే ప్రభా, ఆ అబ్బాయిని ఇబ్బంది పెట్టకు"

"ఫర్వాలేదులే సార్, పెద్దమ్మగారు చాలా మంచోరు"

"ఇంద ఈ రెండొందలూ ఉంచు. మా కోసం చాలా కష్టపడ్డావు" మూర్తి వద్దంటున్నా అతని చేతిలో పెట్టింది ప్రభావతి. "కుక్కని జాగ్రత్తగా చూడయ్యా"

"అలాగేనమ్మా"

"మామయ్య రాలేదేం, స్టేషన్‌లో ఉంటాడన్నావుగా?"

"ఆఫీసు నుండి డైరెక్ట్‌గా వస్తానన్నాడమ్మా, కారు మనకి పంపించేశాడు కదా, ఆటోలు అవీ పట్టుకుని రావాలి, అదిగో మాటల్లోనే వస్తున్నాడు. ఏరా ఇబ్బంది పడ్డావా"

"మీటింగులు నాన్నా, మధ్యలోనే లేచి వచ్చేశాను, అన్నట్లు టిక్కెట్లు జాగ్రత్తగా పెట్టుకున్నారా, అమ్మా, నీ కోసం పావని చీర అదీ తీసుకుంది. ఇచ్చిందా?"

"అన్నీ ఇచ్చింది లేరా, నాకు చీరా, సరస్వతికి డ్రస్సూ. నువ్వు జాగ్రత్తగా ఉండు. రోజూ పెందరాళే ఇంటికి వెళ్ళు"

"ట్రెయిన్ బయలుదేరుతోంది, నువ్వు కిందకి దిగరా"

"ఉంటాను. టాటా" వెంకట్ కనుమరుగు అయ్యేంతవరకూ చెయ్యి ఊపుతూనే ఉన్నారు, ప్రభావతి, సరస్వతి.

* * *

"మనమిటొచ్చాం, వాళ్ళటు పోయారు. వచ్చినట్టూ లేదు, ఉన్నట్టూ లేదు. ఇంకోసారి ఎక్కువ రోజులు ఉండేలా రావాలి" ప్రభావతి స్వగతంలో అనుకున్నట్టే పైకి అనేసింది.

"అమ్మా, ఆకలేస్తోంది ఏదైనా పెట్టు"

"నీకు ట్రెయిన్ ఎక్కగానే ఆకలేస్తుందే, ఆ ప్లాస్టిక్ కవరులో అత్త ఏవో పెట్టింది తీసుకుని తిను"

"నువ్వే తీసిపెట్టు" ఇక తప్పదన్నట్టు తనే లేచి కవరు అందుకుంది ప్రభావతి.

"ఈ కవరులో ఈ కాగితాలేంటే?"

"అభీ నా బొమ్మ గీశాడు అమ్మా, గీసి నాకు గిఫ్ట్‌గా ఇచ్చాడు, చూడు ఎలా గీశాడో పెద్ద ముక్కు రెండు పిలకలు, కాళ్ళు చూడు పుల్లల్లాగా ఎలా గీసాడో, ఇద నేనంట"



## కరీనా సేవలో షహీద్!

లేదు లేదంటూనే కరీనాకపూర్ ప్రియుడి చేత బాగానే సేవలు చేయించుకుంటోంది. ఓ షూటింగ్ నిమిత్తం ఆస్ట్రేలియా వెళ్ళిన ఈ గుమ్మకి అక్కడ ఫ్లూ జ్వరం రావడంతో ప్రియుడు షహీద్ కపూర్ దగ్గరుండి సేవలు చేశాడట. ఒకే గదిలో మకాం పెట్టిన ఈ జంట, నిత్యం అనారోగ్యంతో ఇబ్బంది పడ్డారట! మరి షూటింగ్ బృందమంతా పరామర్శలతోనే సరిపుచ్చితే, ఈయనగారు మాత్రం అంతగా సపర్యల్లో మునిగి తేలడానికి కారణమేంటంటే గతంలో లాగే 'అదే అతని స్పెషల్' అంటూ స్పెషల్‌గా చెబుతుందేమో!

"చిన్నపిల్లాడు కదా, బాగానే గీశాడు, రంగులు కూడా వేశాడు" ప్రభావతి అబ్బురపడి కళ్ళజోడు పెట్టుకుని ఆ కాగితం వంక చూస్తోంది. ఆ తెల్లకాగితం వెనుక వైపు ఏవో అక్షరాలు కనబడ్డాయి. కాగితం వెనక్కి తిప్పి చూసింది. అది ఉత్తరం.

"డియర్ బేబీ,

ఫోన్ డెడ్ అయింది, అందుకే లెటర్ రాస్తున్నాను. బాంబేలో టీవీ వాళ్ళ ఆఫీసు ఇక్కడికి దగ్గరే, వెళ్ళి చూసి వచ్చాను. ఎవ్విరిథింగ్ ఈజ్ ఒకే. మీరు బయలుదేరి వచ్చేయండి.

ఒకటే ప్రోబ్లం. అక్కడ కెప్టెన్‌ని ఎవరు చూసుకుంటారు. మూర్తి కూడా ఒన్ వీక్ లీవు కావాలని అడిగాడని, వెంకట్ చెప్పాడు. నో అదర్ వే అవుట్! తప్పదు. వెంకట్ వాళ్ళ మదర్, ఫాదర్ని రప్పించాలి. నేనతనికి అదే చెప్పాను. నువ్వు కూడా చెప్పు. ఈ రోజుల్లో బయటవాళ్ళను నమ్మలేం. కెప్టెన్ చాలా సెన్సిటివ్. దానిని జాగ్రత్తగా చూసుకునే వాళ్ళు ఉంటేనే తింటుంది, తిరుగుతుంది. వీళ్ళయితే ఇంటినీ, దాన్ని జాగ్రత్తగా చూసుకుంటారు.

వెంటనే లెటరు రాసి వాళ్ళను పిలిపించండి. టికెట్ కూడా కొని లెటర్‌తో బాటే పంపించండి. కన్‌ఫర్మ్‌గా ఉంటుంది. కొడుకుని చూసి వాళ్ళు కూడా హాపీ ఫీలౌతారు. గో ఎహెడ్. వాళ్ళు రాగానే, వాళ్ళని అక్కడ ఉంచి, మీరు ఇక్కడికి వచ్చేయండి. ఫోను బాగుపడిన వెంటనే, ఫోన్ చేస్తాను. టేక్ కేర్ ఆఫ్ యువర్‌సెల్ఫ్. విత్ లవ్. కల్నల్ కె.ఎస్.రావు."

అది పావనికి వాళ్ళ నాన్నగారు ముంబాయి నుండి రాసింది. ఉత్తరం చదివి, మెదడు మొద్దుబారినట్టనిపించింది ప్రభావతికి. తేరుకున్నాక మళ్ళీ చదివింది. అదే మాటలు. అదే సందేశం. "మోసం మోసం" అని గట్టిగా అరవాలనిపించిందామెకు. గుండెను ఎవరో పిండినట్లుగా ఉంది. తమని ఎంత పిచ్చివాళ్ళని చేశాడు తన కన్నకొడుకు. మనసు ఆక్రోశించింది. కళ్ళు అశ్రుపూరితాలైనవి. చేతిలో ఉత్తరం విసిరేద్దామనుకుంది, భర్తకు తెలియకుండా ఉండాలని. ఆయనన్నా తృప్తిగా ఉండనీ అని అనుకుంది. కానీ ఆమెవల్ల కాలేదు. గుప్పెట్లో ఉత్తరాన్ని పట్టుకుని, భర్తకు దగ్గరగా జరిగి, ఆయన భుజానికి తల ఆన్చి, ఎలాగో గొంతు పెగల్చుకుని,

"ఈ ఉత్తరం చదివారా" అనడిగింది, "కోడలికి వాళ్ళ నాన్న రాశాడు"

"లేదు. చదవక్ఖరలేదులే" రాంప్రసాద్‌గారి గొంతులో నిర్లిప్తత.

'ఏమండీ మనం మోసపోయామండీ, వాళ్ళు మనని పిచ్చివాళ్ళను చేసి"

"నాకు తెలుసు ప్రభా, పేపరులో ఈ రోజుకు ట్రెయినులో టిక్కెట్లు లేవని వేశారు. వాడేమో దొరికాయన్నాడు. టికెట్ చూశాను. ఇది రెండవ తేదీన కొన్నారు. అంటే, రప్పించడానికీ, పంపేయడానికీ ఒకేసారి కొన్నాడన్న మాట. ప్చ్, ఇదో అనుభవం, పాఠం!!" ఏడుస్తున్న భార్య భుజం చుట్టూ చేయి వేస్తూ అన్నారు రాంప్రసాద్‌గారు.

*